# ప్రభాత సూర్యుడు

RNI: TELTEL12215

నిజం దాగదు.. వార్త ఆగదు — జాతీయ తెలుగు దినపత్రిక



WANTED

ప్రభాత సూర్యుడు

www.prabhathasuryudu.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

prabhathasuryudueditor@gmail.com

https://youtube.com/@UstudioTV


94940 54338



RANGAREDDY | EDITION : 01 | VOLUME :149 | EDITOR: CHERUKU UPENDAR, | DATE : SATURDAY 14 OCTOBER 2023 | PAGES: 4 | RATE: Rs.5/-

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక : 149 | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | తేదీ : శనివారం 14 అక్టోబర్ 2023 | పేజీలు : 4 | వెల : 5/-


# దూసుకెళ్తున్న... కాంగ్రెస్



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే టార్గెట్ గా అడుగులు వేస్తోంది తెలంగాణ కాంగ్రెస్. గతంలో జరిగిన తప్పులకు మరోసారి అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో? వైఎస్ షర్మిల విషయంలోనూ వ్యూహాత్మకమైన అడుగులు వేసింది తెలంగాణ కాంగ్రెస్. అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి సిద్ధమవుతోంది కాంగ్రెస్. ఇందులో భాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని భావిస్తోంది. అధికార బీఆర్ఎస్ ఎత్తుగడలకు ధీటుగా కార్యాచరణను రూపొందించే పనిలో పడింది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో? అభ్యర్థుల జాబితాతో పాటు అనుసరించాల్సిన వ్యూహాలపై లోతుగా మేథోమథనం చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచిన హస్తం జెండాను ఎగరవేయాలని భావిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ నేతలు? పక్కాగా అడుగులు వేసే పనిలో ఉన్నారు. ఏ చిన్న ఛాన్స్ ను కూడా వదులుకునే పరిస్థితి లేకుండా? పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే? కలిసివచ్చే పార్టీలతో పొత్తులు కూడా పెట్టుకునేందుకు సిద్ధమవుతోంది కాంగ్రెస్. అయితే గత అనుభవాల దృష్ట్యా?. ఈసారి లెక్క తప్పకుండా జాగ్రత్తలు తీసుకునే పనిలో ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.తెలంగాణ గడ్డపై రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి సుదీర్ఘమైన పాదయాత్ర చేపట్టారు వైఎస్ షర్మిల. నిజానికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పిన షర్మిల? ఆ తర్వాత కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. ఏకంగా ఢిల్లీ పెద్దలతో నేరుగా చర్చలు జరపటమే కాదు? తాను స్థాపించిన వైఎస్ఆర్టీపీని విలీనం చేసేందుకు కూడా సిద్ధమయ్యారు. అయితే ఈ విషయంలో హైకమాండ్ పెద్దలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ?. రాష్ట్ర నాయకత్వం మాత్రం ఆచితూచి స్పందిస్తూ వచ్చింది. షర్మిల కాంగ్రెస్ లోకి వచ్చినప్పటికీ?. ఆంధ్రాలోనే రాజకీయం చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని మాత్రం గట్టిగా వ్యక్తపరిచే ప్రయత్నం చేశారు. తెలంగాణ వేదికగానే రాజకీయాలు చేయాలని భావిస్తున్న షర్మిల ఆలోచనలకు

మిగతా 2లో



## పాలమూరు ప్రగతి నివేదిక భేష్..!

### మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను అభినందించిన సీఎం

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

పాలమూరు జిల్లా ప్రగతి నివేదిక పుస్తకం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై సమగ్ర సమాచారంతో కూడిన పుస్తకాన్ని గురువారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సీఎంకు అందజేశారు. శాఖల వారిగా, ఆకర్షనీ యమైన ఫొటోలతో ప్రగతి నివేదిక తీసుకు రావటంపై మంత్రికి సీఎం అభినందనలు తెలిపారు.

## ప్రతి భారతీయుడ్ని సురక్షితంగా తీసుకొస్తాం

**న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు**

ఇజ్రాయెల్, హమాస్ మధ్య భీకర యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో.. ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయుల్ని సురక్షితంగా భారత్‌కు తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్ అజయ్'ను మొదలుపెట్టింది. ఇప్పటికే ఈ ఆపరేషన్‌లో భాగంగా ఒక ప్రత్యేక విమానం 212 భారతీయుల్ని తీసుకొని ఢిల్లీకి చేరుకుంది. ఈ సందర్భంగా.. ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న ప్రతి భారతీయుడ్ని సురక్షితంగా తీసుకొస్తుందని భారత్ గ్యారెంటీ ఇస్తుందని, ఎందుకంటే మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం బలంగా ఉందని పాలక బీజేపీ శుక్రవారం తెలిపింది. ఈ నేపథ్యంలోనే పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా పలు

మిగతా 2లో



## బీఆర్ఎస్‌కు షాక్

- కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం సిద్ధం
- 13న వికారాబాద్‌లో భారీ బహిరంగ సభ

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు:** బీఆర్ఎస్‌లో ముసలం మరింత ముదిరింది. అసమ్మతి నాయకులుగా ముద్రపడ్డ వారంతా ఒక్కొక్కరుగా పార్టీ వదిలి పక్కదారి పట్టారు. మరి కొందరు పార్టీలోనే తటస్థంగా ఉంటూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇది మరింత ముదిరి పార్టీకి నష్టం జరిగే స్థాయికి చేరింది. అసమ్మతి నాయకులను దారిలో పెట్టడానికి అగ్రనేతలు దిద్దుబాటు చర్యలు చేపట్టిన ప్రయోజనం లేకపోయింది.



పార్టీలో ఉంటూ ప్రతిపక్ష పాత్ర ఎందుకు పోషించాలని ప్రత్యర్థి అభ్యర్థిగా భావించి ఓడిం చడమే లక్ష్యంగా అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకులు ఒక్కొక్కరు బయటకి వస్తున్నారు. అందులో భాగంగానే రాష్ట్ర సమాచార పౌర సంబంధాల భూగర్భ వనరుల శాఖ మంత్రి

మిగతా 2లో

## ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే బీజేపీ పరిమితం



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే. తారక రామారావు అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..“ బీజేపీని వాళ్ల నాయకత్వం వాళ్లే సీరియస్‌గా తీసుకోవడం లేదు. బీజేపీకి ఈసారి కూడా 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్కడికి పోయినా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవినీతి ప్రభుత్వం అని తిడుతారు. మేము ఎవరేమన్నా అతి మంచితనంతో వెళున్నాం. ప్రధాని మోదీకి అంత అహంకారమా..? ఈ ఎన్నికలు తెలంగాణ గల్లీ ఆత్మగౌరవానికి.. ఢిల్లీ, గుజరాత్ అహంకారానికి మధ్య పోటీగా జరుగుతున్నాయి” అని మంత్రి కేటీఆర్ అన్నారు. 'మతం, కులం ప్రాతిపదికన ఓట్లు కొంత వరకే పడతాయి. బీజేపీతో మాకు పొత్తుంటే ఇన్ని మైనార్టీ స్కూళ్లు, కాలేజీలు ఎందుకు పెడతాం. సీఎం

మిగతా 2లో



## వైఎస్ విజయలక్ష్మికి తప్పిన పెను ప్రమాదం

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

వైసీపీ అధినేత, ఏపీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి తల్లి వైఎస్ విజయలక్ష్మికి పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం నాడు హైదరాబాద్ నుంచి ఒంగోలు బయల్దేరిన వెళ్లగా.. మార్గమధ్యంలోని సంత మంగలూరు వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. విజయమ్మ ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో వెనుక వేగంగా వస్తున్న కాన్వాయ్‌లోని కార్లు ఒకదానికొకటి ఢీకొ న్నాయి. ఈ ప్రమాదంలో ఆమె ప్రయాణిస్తున్న కారు వెనుక భాగం దెబ్బతిన్నది. అయితే విజయమ్మకు గానీ.. కార్లలో ప్రయాణిస్తున్న వ్యక్తులకు గానీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. అనంతరం అదే కారులోనే ఆమె ఒంగోలు చేరుకున్నారు. ఈ ప్రమాదంపై అటు సీఎం జగన్ రెడ్డి.. ఇటు వైఎస్సార్టీపీ అధినేత్రి షర్మిల.. విజయమ్మ సెక్యూరిటీకి కాల్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయమ్మకు కూడా ఫోన్ చేసి మాట్లాడారు. ఇదిలా ఉంటే.. గతంలో వైసీపీ తరఫున ఏపీలోని పులివెందుల

మిగతా 2లో

## స్పీడ్ పెంచిన గులాబీ...

### ఇంచార్జీల నియామకం



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే నెలాఖరులో జరగనున్నందున బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం ప్రచారం విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఇందుకోసం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంఛార్జిలను నియమించింది. ప్రస్తుతానికి 54 నియోజకవర్గాలకు బాధ్యులను నియమించారు. కొత్తగా నియమితులు అయిన వీరందరితో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై కేటీఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు.అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు సానుకూల వాతావరణం ఉందని అన్నారు. కేసీఆర్నాయకత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని.. పదేళ్ల అభివృద్ధిని ప్రతి గడపకు తీసుకెళ్లి ప్రజల్ని ఓట్లు అడగాలని సూచించారు. విపక్షాలకు ఎన్నికలు కేవలం హామీలు ఇచ్చే వేదికలు మాత్రమే అని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లాలని, వారితో మమేకం కావాలని ఆదేశించారు.పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకొని ప్రచారం నిర్వహించాలని హరీశ్‌రావు అన్నారు. పకడ్బందీ ప్రణాళికతో ఎన్నికల ప్రచారం నిర్వహించి, బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మిగతా 2లో

## ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే
# బీజేపీ పరిమితం

(మొదటి పేజీ తరువాయి)
కేసీఆర్ మోదీని తిట్టినంతగా ఏ సీఎం తిట్టలేదు. బీజేపీ తో స్నేహం ఉంటే ఎందుకు తిడతాం. మేము ప్రతీకార రాజకీయాలు చేయటం లేదు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అబద్ధాలకు హద్దే లేదు. అమిత్ షా మాపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అక్రమాలపై బీజేపీ ప్రభుత్వం ఐటీ, ఈడీ దాడులు ఎందుకు చేయటం లేదు. మా మీదనే ఎందుకు దాడులు జరుగుతున్నాయి. ఓటుకు నోటు కేసును ఓపెన్ చేయండి.. ఎవరు వద్దన్నారు. హుజురాబాద్‌లో కూడా మేమే గెలుస్తున్నాం. బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గజ్వేల్‌లోనే కాదు.. ఇంకా 50 చోట్ల పోటీ చేసినా అభ్యంతరం లేదు. బీజేపీకి పోటీ చేసే అభ్యర్థులు లేరేమో.. షర్మిల 119 సీట్లలో పోటీ చేసినా అభ్యంతరం లేదు. రాహుల్‌గాంధీ, మోదీలు కూడా ఇక్కడ కొచ్చి పోటీ చేసినా అభ్యంతరం లేదు. త్వరలో చాలామంది ప్రముకులు బీఆర్ఎస్‌లో చేరతారు" అని మంత్రి కేటీఆర్ తెలిపారు.

**మాకు ఈ ఎన్నికల్లో 88 సీట్లు రావచ్చు**

2018 ఎన్నికల్లో వచ్చినట్టే ఈ ఎన్నికల్లో కూడా 88 అసెంబ్లీ సీట్లు మా పార్టీకి రావచ్చని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే. తారక రామారావు అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.." సీఎం కేసీఆర్ ఈసారి కూడా వంద స్థానాల్లో ప్రచారం చేస్తున్నారు. నేను జీహెచ్ఎంసీ, సిరిసిల్లాతో పాటు కామారెడ్డిలో ప్రచారం చేస్తాను.మేనిఫెస్టోలో రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, పెన్షనర్ల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తాం.అట్టడుగు వర్గాలకు బీఆర్ఎస్ ఊత కర్రలా ఉంటుంది. ఆర్థిక క్రమశిక్షణలో మేమే ముందు ఉన్నాం. ఎమ్మెల్యేను ఎన్నుకోవడానికి కాదు ఈ ఎన్నికలు జరుగుతున్నది. ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించాలి. "ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణలో స్వతంత్రంగా పని చేస్తుందని భావిస్తున్నా. నేను వ్యక్తిగతంగా సిరిసిల్లలో ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీ చేయొద్దని నిర్ణయించా. మిగతా వారు ఏ నిర్ణయం తీసుకుంటారో వాళ్లిష్టం. కాంగ్రెస్ 2004 ,2009లలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదు. మేము 95 శాతం వరకు మా మేనిఫెస్టోలోని హామీలు నిలబెట్టుకున్నాం. రాష్ట్రాన్ని ఎవరు ముందుకు తీసుకెళ్లగలుగుతారనే అంశంపైనే ఎన్నికలు జరుగుతాయి. మేము తొమ్మిదిన్నరేళ్లుగా చేసిన అభివృద్ధి పనుల గురించి చెబుతున్నాం. ప్రోగ్రెస్ రిపోర్టు లాగా ప్రజలకు అన్నీ వివరిస్తున్నాం. మా కంటే మెరుగైన పాలనా నమూనా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా..? నీతిఅయోగ్, ఆర్బీఐ రిపోర్టుల అన్నీ సూచీల్లో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉంది.ఎన్నికల్లో మమ్మల్ని గెలిపించేది ప్రజలే.. అధికారులు కాదు. అధికారుల బదిలీలను బదిలీలలుగా గానే చూస్తాం. ప్రజలు ఓటేసేటప్పుడు సీఎం ఎవరుంటారనే చూస్తారు. కేసీఆర్ పాలన తీరుపైనే ప్రజలు తీర్పు ఇస్తారు. మేము చేసింది చెప్పుకుంటాం" అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు పోటీ చేయడానికి అభ్యర్థులే లేరు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే లేరు.. అలాంటి పార్టీ ఈ ఎన్నికల్లో గెలుస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతుంటే హాస్యస్పందంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే. తారక రామారావు అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.."మా అభ్యర్థులు 114 మంది అభ్యర్థులు ప్రచారంలో దూసుకు పోతున్నారు. మిగతా ఐదుగురు అభ్యర్థుల పేర్లను త్వరలోనే ప్రకటిస్తాం. కాంగ్రెస్‌కు 40 చోట్ల అభ్యర్థులే లేరు.. అలాంటప్పుడు 70 చోట్లా ఎలా గెలుస్తామని చెబుతారు. పాత రంగారెడ్డి కలిపి 29 సీట్లు.. ఇక్కడ 25 చోట్ల కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేరు. డబ్బులు ఇచ్చిన వారికే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టికెట్లు ఇస్తున్నారు. ఈ మధ్య కాంగ్రెస్ నేత ఒకరు నన్ను కలిశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఆయనను 15 కోట్ల రూపాయలు అడిగారట. మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య బీఆర్ ఎస్‌లో చేరతానంటే ఆయన ఇంటికీ రేపే వెళ్లి ఆహ్వానం పలుకుతా. గతంలో నేను చెప్పినట్లే కర్ణాటకలో అక్రమ డబ్బు జమ అవుతోంది. అక్కడ స్క్వేర్ ఫీట్‌కు 500 వసూల్ చేస్తున్నారు. తెలంగాణకు తరలించడానికి సిద్ధంగా ఉన్న 42 కోట్ల రూపాయలు కాంగ్రెస్ కార్పొరేటర్ ఇంట్లో దొరికాయి. 8 కోట్లు ఇదివరకే కొడంగల్‌కు చేరినట్టు మాకు సమాచారం ఉంది. కాంగ్రెస్ సిద్ధాంత ప్రాతిపదికన ఎన్నికలు కొట్లాడటం లేదు. కాంగ్రెస్‌లో టికెట్ల ప్రకటన తర్వాత గాంధీ భవన్‌లో తన్నుకుంటారు. కాంగ్రెస్ అంటే గందర గోళం, ఆగమాగం. కాంగ్రెస్‌లో అప్పుడే సీఎం పదవికి ఇద్దరు నేతల మధ్య అంగీకారం కుదిరినట్టు నాకు సమాచారం ఉంది. గతంలో ఉంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడినట్టే ఇప్పుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు" అని మంత్రి కేటీఆర్ సెటైర్లు వేశారు.

### తాండూరులో
## ఏసిపి అకస్మిక పర్యటన

**తాండూర్- ప్రభాత సూర్యుడు :** రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల సంగ్రామానికి పోలీస్ అధికారు లు సర్వం సిద్ధమవుతున్నారు, అందులో భాగంగానే భాగంగానే మంచిర్యాల జిల్లాలోని తాండూరు మండలంలో గల సమస్యాత్మకగ్రామాలను బెల్లంపల్లి ఏసిపి సదయ్య అకస్మిక పర్యటన చేసి స్థానిక పోలీస్ అధికారులకు తీసుకోబోయే జాగ్రత్తలను చెప్పారు. ముఖ్యంగా మండలంలోని అంకుశం, చౌటపల్లి గ్రామాలను విజిట్ చేసి , గతంలో జరిగిన అల్లర్లు పునరావృతం కాకూడదని అక్కడి వారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి భయం లేకుండా యేదేచ్చగా మీకు ఉన్న ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం రేపల్లెవాడ వద్ద ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టును తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వాహనాల తనిఖీ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి తెలియజేశారు, తనిఖీ సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కి వ్యతిరేకంగా లభించిన డబ్బులు, ఇతర సామాగ్రి లాంటివి స్వాధీనం చేసుకునే విధానం, తదుపరి చర్యల గురించి సిబ్బందికి వివరించారు.

### వైఎస్ విజయలక్ష్మికి
# తప్పిన పెను ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)
శాసనసభ నియోజకవర్గం, విశాఖ పట్నం లోక్‌సభ నియోజ కవర్గం నుంచి పోటీ చేసిన వైఎస్సార్ సతీమణి విజ యలక్ష్మి ఈ సారి తెలంగాణలోతన అదృష్టాన్ని పరీక్షించు కోనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా పాలేరు నుంచి వైఎస్ఆర్టీపీ అభ్యర్థిగా రంగం లోకి దిగుతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయి తే.. తాను పాలేరుతో పాటు మరో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు వైఎస్ఆర్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల కీలక ప్రకటన చేశారు. అయితే.. తన తల్లి విజయమ్మ, భర్త బ్రదర్ అనిల్ కుమార్‌ను కూడా పోటీచేయించాలనిపార్టీ శ్రేణుల నుంచి ఒత్తిడి ఉందని స్వయంగా షర్మిలనే చెప్పారు. వైఎస్ విజయలక్ష్మి ఎన్నికల ప్రస్థానం ఇప్పటిదాకా ఏపీలోనే కొనసాగింది. వైఎస్ఆర్ చని పోయిన తర్వాత పులివెందులకు ఉప ఎన్నిక రాగా.. కాంగ్రెస్ తరఫున ఆమె ఏక గ్రీవంగా ఎన్ని కయ్యారు. ఆమె కుమా రుడు జగన్.. కాంగ్రెస్‌ను వీడి వైసీపీని పెట్టినప్పుడు.. విజయలక్ష్మి కూడా కాంగ్రెస్ పార్టీకి, పులి వెందుల శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. 2011లో జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ తరఫున పులివెందుల నుంచి ఆమె తిరిగి ఎన్నికయ్యారు. అయితే 2014 ఎన్నికల్లో పులివెందుల నుంచి జగన్ పోటీ చేయగా.. విజ యలక్ష్మి విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. తెలంగాణలో వైఎస్ఆర్ పాలన లక్ష్యంగా ఆమె కూతురు షర్మిల..వైఎస్ఆర్టీపీ పెట్టిన తర్వాత వైసీపీ గౌరవాధ్యక్షురాలు పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచీ విజయలక్ష్మి తెలంగాణలో అవసరమైన సహకారం అందిస్తూ వస్తున్నారు.

# ప్రతి భారతీయుడ్ని సురక్షితంగా తీసుకొస్తాం

(మొదటి పేజీ తరువాయి)
ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. హమాస్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు జరుగుతున్న తరుణంలో భారత ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకుంటోందన్నారు. ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ప్రత్యేక విమానంలో 212 మంది భారతీయులను సురక్షితంగా వెనక్కు తీసుకొచ్చారని, ఇది మొత్తం భారతదేశానికే గర్వకారణమని అన్నారు. దీన్ని ఒక అపూర్వమైన రెస్క్యూ మిషన్‌గా అభివర్ణించారు. కష్టకాలంలో కూడా ప్రజల కోసం 24%ఇ%7 పని చేసే సామర్థ్యం, ఓపిక కలిగి ఉన్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే.. అది కేవలం మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రమేనని చెప్పడానికి ఈ విజయవంతంమైన ఆపరేషన్ ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంది కాబట్టే.. ఇజ్రాయెల్ నుండి మొదటి బ్యాచ్ భారతీయులు సురక్షితంగా తిరిగొచ్చా రన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ప్రధానమని.. దాని వెనుక 140 కోట్ల మంది భారతీయుల బలం ఉందని గౌరవ్ భాటియా పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తీసుకురావడానికి ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తిస్తోందని ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. అక్కడున్న భారతీయులు ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న ప్రతి భారతీయుడు సురక్షితంగా భారత్‌కి తిరిగొచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. యుద్ధంలో చిక్కుకున్న ప్రతి పౌరుడి భద్రతకు తాము భరోసా ఇస్తామని.. ఇది తమ కర్తవ్య మని.. దానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. వేగవంతమైన, సమర్థవంతమైన చర్యలు తీసుకుం టామన్నారు. ఆపరేషన్ అజయ్ అమలులో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. బలమైన సంకల్పం ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశంలో బలమైన ప్రభుత్వం ఉందని గౌరవ్ భాటియా చెప్పుకొచ్చారు. నేడు భారత్ కేవలం స్వంత పౌరుల్ని రక్షించడమే కాకుండా ఇతర దేశాల పౌరులకు సంక్షోభ పరిస్థితులలో సహాయం చేస్తోందన్నారు. 2015లో ఆపరేషన్ రాహత్ కింద 67,000 మంది భారతీయులను యెమెన్ నుంచి సురక్షితంగా తీసుకొచ్చామని.. ఆపరేషన్ సంకట్ మోచన్ కింద సూడాన్ నుంచి 158 మంది భారతీయులతో పాటు ఇద్దరు నేపాలీలను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చారని తెలిపారు. 2021లోనూ 800 మందికి పైగా భారతీయులు ఆఫ్ఘనిస్తాన్ నుండి సురక్షితంగా తిరిగొచ్చారు. గత సంవత్సరం ఆపరేషన్ గంగా కింద ఉక్రెయిన్ నుండి 22,500 మంది భారతీయులను సురక్షితంగా తిరిగి తీసుకువచ్చారని కూడా ఆయన గుర్తు చేశారు. ఏదైనా సంక్షోభం లేదా యుద్ధం లేదా మరేదైనా సంభవించినప్పుడు.. అన్ని దేశాలు భారత్‌ను ఒక స్టాండ్ కోసం మాత్రమే కాకుండా, పరిష్కారం కోసం కూడా చూస్తున్నాయని గౌరవ్ భాటియా తెలిపారు. ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యున్నత నాయకుడిగా అవతరించారని.. దీనిని ఎవరూ తిరస్కరించలేరని వాదించారు. ఇదే సమయంలో పాలస్తీనా ప్రజలకు విపక్షాలు మద్దతివ్వడంపై ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాని భారతదేశ వైఖరిని ప్రకటించినప్పుడు, అది ప్రతీ భారతీయుడి వాయిస్ అని చెప్పారు. భారత్ ఎప్పుడూ మానవత్వంతో నిలబడిన దేశమని.. భవిష్యత్తులో కూడా ఉగ్రవాద దాడులను ఎదుర్కొంటున్న అమాయక ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి)
మహేందర్ రెడ్డి వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి ముఖ్యఅనుచరులుగా భావి స్తున్న వికారాబాద్ గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎన్ కొండల్ రెడ్డితోపాటు మోమిన్‌పేట వికా రాబాద్ మర్పల్లి, ధరూర్ మండ లాలకు చెందిన ముఖ్య నాయకులు త్వరలోనే బీఆర్ ఎస్‌ను వదల నున్నారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 13న వికారాబాద్ జిల్లాలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి కాంగ్రె స్‌లో చేరనున్నట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరి నాయకుల కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షు డు రేవంత్ రెడ్డి హాజరవు తున్నట్లుగా తెలుస్తుంది. దీని కోసం ఈనెల 13న ముహూర్తం ఖరారు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి డీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి కూడా బీర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. చిన్నోల్ల కీచులాట బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది. వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తో కొంతకాలంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి తోపాటు మోమిన్‌పేట, మర్పల్లి, ధరూర్, వికారాబాద్, మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో వైరం ఉంది వారంతా బీఆర్ఎస్‌లో ఉంటూ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కు వ్యతిరేకంగా పనిచేశారు వీరంతా మంత్రి మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి అ నుచరులుగా ముద్ర పడింది. మర్పల్లి మండ లంలోని పట్లూరులో సునీత మహేందర్ రెడ్డి కాన్వారు పై ఎమ్మెల్యే ఆనంద్ తన అనుచరులతో దాడి చేయించారని విషయమై మంత్రి మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే ఆనంద్ మధ్య అగాధం పెరిగింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ ఎస్ అధిష్టాన వర్గం అసమ్మతి నాయకుల మధ్య స్నేహ పూర్వక వాతావరణంలో కల్పించడానికి అనేక దఫాలుగా ఇరువురితో ప్రత్యేక సమా వేశాలు నిర్వహించారు. అందులో భాగంగానే మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆనంద్ మధ్య ఉన్న అగాధానికి తెర పడింది. అసెంబ్లీ ఎన్నికల ముందు కలిసి పని చేయడానికి వీరంతా ఒక వేదికపై వచ్చారు. కానీ ఇప్పటివరకు వ్యతిరేకంగా ఉ న్న చోటా నాయకులు పెద్ద నాయకులతో కలిసి పని చేయడానికి ససేమీరా అంటున్నారు. వారు బీఆర్ఎస్‌లో ఇముడలేక పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేర డానికి రంగం సిద్ధమైంది. వికా రాబాద్ నియోజకవర్గం నుంచి దా దాపు చోట మోట నాయకులు కలిసి దాదాపు 10 వేల మంది బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రచా రం జరుగుతుంది. అందులో భాగంగానే వికారాబాద్ మా జీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి గ్రౌండ్ వర్క్ ప్రారం భించారు. కాంగ్రెస్‌లో మోమిన్‌పేట నుంచి సీనియర్ నా యకులు సర్వోత్తమ రెడ్డి తమ అనుచరులతో దారూర్ నుం చి హనుమంత్ రెడ్డి తమ అనుచరులతో వికారాబాద్ నుం చి చిగుళ్ళపల్లి రమేష్ మరి కొంతమంది నాయకులు కాం గ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇందుకోసం భారీ ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఎన్నికల ముందు కొందరు నాయకులు బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్ మరింత బలపడుతుంది. బీఆర్ఎస్‌కు నష్టం జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. దీని పై అధిష్టానం వర్గం ఎలా ఫోకస్ చేస్తుందో వేచి చూడాల్సిందే.

## ఎనిమిది లక్షల రూపాయలు స్వాధీనం

**మియాపూర్- ప్రభాత సూర్యుడు :** తెలంగాణ ఎన్నికల ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలలో భాగంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్ పేట్ వద్ద మాదాపూర్ జోన్ ఎస్వోటీ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ నసందర్భంగా ఎనిమిది లక్షల అరవైమూడు వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసులకు నగదును అప్పజెప్పారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## స్పీడ్ పెంచిన గులాబీ

(మొదటి పేజీ తరువాయి)
గతం కంటే అత్యధిక స్థానాలను గెలిచేందుకు కృషి చేయాలన్నారు.

**54 అసెంబ్లీ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జిలు వీళ్లే..**

1. బెల్లంపల్లి -ఎంపీ వెంకటేశ్ నేత
2. మంచిర్యాల -ఎమ్మెల్సీ భానుప్రసాద్
3. ఖానాపూర్ -ఎమ్మెల్సీ దండె విఠల్
4. బోథ్ -మాజీ ఎంపీ నగేశ్
5. ముదోల్-మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్
6. బోధన్ -ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
7. ఎల్లారెడ్డి -మాజీ ఎమ్మెల్సీ వీ..గంగాధర్ గౌడ్
8. కామారెడ్డి -ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మంత్రి కేటీఆర్
9. నిజామాబాద్ అర్బన్ - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
10. జగిత్యాల -ఎమ్మెల్సీ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్
11. రామగుండం -మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్
12. మంథని-ఈద శంకర్ రెడ్డి
13. పెద్దపల్లి -చైర్మన్ రవీందర్ సింగ్
14. చొప్పదండి- మంత్రి గంగుల కమలాకర్
15. వేములవాడ-మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్
16. మానకొండూరు-సుడా చైర్మన్ జీవీ రామకృష్ణ
17. మెదక్-కే తిరుపతి రెడ్డి (మెదక్)
18. ఆందోల్ -మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్
19. నర్సాపూర్-ఎమ్మెల్సీ వెంకటరాం రెడ్డి
20. జహీరాబాద్-మాజీ చైర్మన్ దేవీ ప్రసాద్
21. సంగారెడ్డి- చైర్మన్ వీ భూపాల్ రెడ్డి, చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్
22. దుబ్బాక -చైర్మన్ బాలమల్లు
23. గజ్వేల్ -మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, చైర్మన్ ప్రతాప్ రెడ్డి
24. మల్కాజ్‌గిరి -ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు
25. ఉప్పల్ - చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి
26. ఇబ్రహీంపట్నం - మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి
27. చేవెళ్ల - ఎంపీ రంజిత్ రెడ్డి
28. వికారాబాద్- ఎంపీ రంజిత్ రెడ్డి
29. ముషీరాబాద్- ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్
30. అంబర్‌పేట్-కట్టెల శ్రీనివాస్ యాదవ్, అడ్వకేట్ మోహన్ రావు
31. సికింద్రాబాద్ కంటోన్మెంట్ %--% మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
32. మక్తల్ - చైర్మన్ ఆంజనేయులు గౌడ్
33. గద్వాల్ -మాజీ చైర్మన్ రాకేశ్ చిరుమళ్ల
34. అలంపూర్-ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్ రెడ్డి
35. అచ్చంపేట - చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్
36. కల్వకుర్తి- చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
37. కొల్లాపూర్ -ఎంపీ రాములు
38. నాగార్జున సాగర్-ఎమ్మెల్సీ కోటి రెడ్డి, రామచంద్ర నాయక్
39. హుజుర్ నగర్ - విజయసింహా రెడ్డి (నల్లగొండ)
40. కోదాడ -ఎమ్మెల్సీ టీ.రవీందర్ రావు
41. నల్లగొండ- జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి
42. నకిరేకల్ - ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్
43. జనగామ- మాజీ ఎమ్మెల్సీ బీ వెంకటేశ్వర్లు,చైర్మన్ రాజయ్య, హరీశ్‌రావు
44. మహబూబాబాద్ -మంత్రి సత్యవతి రాథోడ్
45. నర్సంపేట -చైర్మన్ వీ.ప్రకాశ్
46. వరంగల్ ఈస్ట్ -మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్
47. భూపాలపల్లి -ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య
48. ములుగు-ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
49. ఇల్లందు -ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
50. మధిర-మంత్రి పువ్వాడ అజరు, కొండబాల కోటేశ్వర్ రావు
51. వైరా-ఎంపీ నామా నాగేశ్వర్ రావు
52. సత్తుపల్లి -ఎంపీ పార్థసారథి రెడ్డి
53. అశ్వరావుపేట -శేషగిరావు (ఖమ్మం డీసీఎంఎస్)
54. భద్రాచలం-ఎమ్మెల్సీ తాత మధు

## పాలేరు నుంచే పోటీ
### వైఎస్ఆర్టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

పాలేరు నుంచే పోటీ చేయనున్నట్టు వైఎస్ ఆర్టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిం చారు.అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 119 నియోజక వర్గాల్లో వైఎస్ఆర్టీపీ పోటీ చేయనున్నట్టు తెలిపారు. పాలేరుతోపాటు మరో నియోజకవర్గంలో తాను పోటీ చేయనున్నట్టు తెలిపారు. వైఎస్ విజయమ్మ, బ్రదర్ అనిల్ కూడా పోటీ చేయాలనే డిమాండ్ ఉన్నదని చెప్పారు. బి ఫామ్‌ల కోసం దరకాస్తు పెట్టు కోవాలని పార్టీ నాయకులకు సూచించారు. ప్రభు త్వ ప్రజా వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్‌తో కలిసి పోవాలనుకున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌తో చర్చలు జరిపామనీ,నాలుగు నెలలు కాంగ్రెస్ వైఖరికోసం ఎదురు చూశామన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ సంక్షేమ పాలన తీసుకొస్తామని వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

## సంపాదకీయం

# అదుపులో ద్రవ్యోల్బణం

దేశవ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద పండుగల్లో ఒకటైన దసరా మరికొన్ని రోజుల్లోనే ఉంది. ఆ తర్వాత దీపావళి వస్తుంది. ఈ పండుగల సమయంలో ఇంటింటా పిండివంటల ఘుమఘుమలు ఉంటాయి. పండుగ ప్రత్యేక వంటల వల్ల వంట సరుకులకు డిమాండ్ పెరిగి, కొరత ఏర్పడే అవకాశం లేకపోలేదు. దీనివల్ల రేట్లు పెరుగుతాయి. ప్రస్తుత ఫెస్టివ్ సీజన్‌లో డిమాండ్‌కు తగ్గట్లుగా సప్లై జరిగేలా, తద్వారా రేట్లకు కళ్లెం వేసేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. కాబట్టి, పండుగల సీజన్‌లో ప్రజలకు ద్రవ్యోల్బణం నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉంది. ప్రపంచ మార్కెట్‌లోకి బియ్యాన్ని ఎక్కువగా ఎగుమతి చేసేది మన దేశమే. మన మార్కెట్‌లో పెరుగుతున్న రైస్ రేట్లను కిందకు దించడానికి, బియ్యం ఎగుమతులపై భారత ప్రభుత్వం గతంలోనే ఆంక్షలు విధించింది. ముఖ్యంగా, ఉడకబెట్టిన బియ్యంపై ఎగుమతి సుంకాన్ని 20%కు పెంచింది. ఇండియా డెసిషన్‌తో, రైస్ ఎక్కువగా తినే ఆసియాతో సహా మొత్తం ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు పెరిగాయి. ప్రస్తుత పండుగల సీజన్, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మరికొంత కాలం వరకు కంటిన్యూ చేయవచ్చు.దేశీయ మార్కెట్‌లో బియ్యం ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయడానికి, ఈ ఏడాది జులై నెలాఖరులో, భారత ప్రభుత్వం బాయిల్డ్ రైస్‌పై 20 శాతం ఎగుమతి సుంకం విధించింది. ఈ నిర్ణయం ఈ నెల 15వ తేదీ (అక్టోబర్ 15, 2023) వరకు వర్తిస్తుంది. గడువు దగ్గర పడింది కాబట్టి, ఎగుమతి సుంకంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. భారత ప్రభుత్వం బియ్యం ఎగుమతి సుంకాన్ని 40 శాతానికి పెంచొచ్చని గతంలో వార్తలు వచ్చాయి. కొందరు ప్రభుత్వ అధికారులు ఆ వార్తల్లో నిజం లేదన్నారు. బాయిల్డ్ రైస్ ఎగుమతిపై సుంకాన్ని 40 శాతం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అయితే, 20 శాతం నుంచి తగ్గించకుండా, గడువును ఇంకా పెంచే ఛాన్స్ ఉందని క్లూ ఇచ్చారు.మన దేశంలో ఈ ఏడాది చివరి నాటికి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, 2024లో సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయి. ఎన్నికల వేళ ప్రజాగ్రహానికి గురి కాకుండా, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ పరిస్థితుల్లో, దేశీయ మార్కెట్‌లో రైస్ రేట్లను తగ్గించేందుకు ఎగుమతి సుంకాన్ని ఇంకా పెంచాలని నిర్ణయం తీసుకుంటే దాని ప్రభావం ప్రపంచంపై పడుతుంది. జులైలో 20% ఎగుమతి సుంకం విధిస్తూ భారతదేశం తీసుకున్న నిర్ణయం తర్వాత ఆసియా మార్కెట్లలో బియ్యం ధరలు 15 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరాయి. ప్రపంచంలోని చాలా ప్రాంతాల్లో విస్తరించిన ప్రతికూల వాతావరణం కూడా ఈ సంవత్సరం బియ్యం ఉత్పత్తిని ప్రభావితం చేసింది.ముఖ్యంగా వంట నూనెలు, గోధుమ పిండి, శనగ పిండి, బియ్యం, పంచదార రేట్లు పెరగకపోవచ్చు. కూరగాయల ధరలు కూడా అదుపులోనే ఉండే ఛాన్స్ ఉంది.వంట సరుకులను అక్రమంగా నిల్వ చేసి, కృత్రిమంగా రేట్లు పెంచకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు, సరఫరాలు పెంచేందుకు కఠినంగా వ్యవహరిస్తోంది. ఎగుమతుల నిషేధం, స్టాక్ హోల్డింగ్‌పై పరిమితిని విధించడం దీనిలో భాగం. అంతేకాదు... ఫెస్టివ్ సీజన్ కోసం గోధుమలు, బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈఅఎ) గోడౌన్ల నుంచి మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఈ చర్యల ఫలితంగా సప్లైస్, రేట్లు కంట్రోల్‌లోకి వచ్చాయి.సాధారణంగా, పండుగ సీజన్ వచ్చేసరికి చక్కెర సహా కొన్ని ఆహార పదార్థాల ధరలు సామాన్యుడికి అందకుండా పరుగులు పెడుతుంటాయి. ఎకనామిక్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈసారి పరిస్థితి అలా ఉండకపోవచ్చు. ఈ పండుగ సీజన్‌లో గోధుమ పిండి, శనగపిండి, పాల ఉత్పత్తులు, వంట నూనెలు, పంచదార ధరలు స్థిరంగా ఉంటాయని అంచనా.దేశంలో చక్కెర సరఫరా తగ్గింది. కాబట్టి, దసరా నవరాత్రుల సమయంలో షుగర్ రేటు పెరగకపోయినా, తగ్గదని మాత్రం మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ప్రభుత్వం కొత్త చక్కెర నిల్వలను మార్కెట్లోకి విడుదల చేసే అవకాశం ఉంది. దీపావళి వచ్చే నాటికి పంచదార ధర పెరిగే అవకాశం లేకపోలేదు. దీనిని కూడా అడ్డుకోవడానికి, పంచదార ఎగుమతులపై నిషేధం విధించే ఆలోచనలో ఉంది కేంద్ర ప్రభుత్వం. దీనిపై అతి త్వరలోనే ఆదేశాలు వస్తాయని గవర్నమెంట్ అఫీషియల్స్ చెప్పారు. మన దేశంలో, అక్టోబర్ 1 నుంచి షుగర్ సీజన్ ప్రారంభమైంది. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే ఈసారి రుతుపవనాలు అత్యంత బలహీనంగా ఉన్నాయి. సగటు వర్షపాతం కూడా నమోదవ్వలేదు. చాలా ప్రాంతాల్లో వర్షాలు కురవలేదు. ఫలితంగా చెరకు ఉత్పత్తి, షుగర్ ప్రొడక్షన్ తగ్గే ప్రమాదం ఉంది. ఈ రిస్క్ నుంచి దేశ ప్రజలను తప్పించడానికి, విదేశాలకు చక్కెర ఎగుమతి కాకుండా నిషేధం విధించబోతోంది. ఫలితంగా, ఆ చక్కెర మొత్తం దేశీయ మార్కెట్‌లో అందుబాటులోకి వస్తుంది. మిల్క్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అక్షలీ షా చెబుతున్న ప్రకారం, గత సంవత్సరం బాగా పెరిగిన పాల ఉత్పత్తుల రేట్లు ప్రస్తుతం స్థిరంగా ఉన్నాయి. పండుగల వల్ల నెయ్యి, పాలు, ఇతర పాల ఉత్పత్తుల వినియోగం పెరిగింది.

# చంద్రబాబుకు ముందస్తు బెయిల్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అంగళ్లు కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన ఏపీ హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలన్న ఏపీ హైకోర్టు ఆదేశించింది. అంగళ్లు కేసులో గురువారం వాదనలు ముగిసాయి.ఇవాళ మొదటి కేసుగానే దీనిపై తీర్పు వెలువడింది. గతంలో చంద్రబాబు అన్నమయ్య జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లే సమయంలో అంగళ్లు దగ్గర ఘర్షణలో ఉద్రిక్తత తలెత్తింది. చంద్రబాబుముందుగా చెప్పిన రూట్‌లో కాకుండా మరో దారిలో వెళ్లడమే ఈ గొడవలకు కారణమని కేసులు నమోదు చేశారు. రాళ్లదాడికి కారణాల విషయంపైనా కోర్టులో వాడివేడిగా వాదనలు జరిగాయి. సుదీర్ఘవాదనల తర్వాత ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరైంది.ఈ కేసులో ం-1గా ఉన్నారు చంద్రబాబు. ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే ఆరోజు ఘర్షణ జరిగిందని పోలీసులు ఆరోపించారు. ఆయనపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులో దాదాపు 179 మంది వరకూ ఉన్నారు. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారందరికీ ఇప్పటికే బెయిల్‌దొరికింది. ఇప్పుడు చంద్రబాబుకు కూడా ఊరట లభించింది. లక్ష రూపాయల చొప్పున ఇద్దరు పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది కోర్టు.

# దూసుకెళ్తున్న కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

భిన్నంగా స్పందించారు. అయితే ఎప్పుడైతే షర్మిల కాంగ్రెస్ కు దగ్గరయ్యారో? అధికార బీఆర్ఎస్ మరోసారి సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించే ప్రయత్నం చేసింది. కేవీపీ, షర్మిల రూపంలో తెలంగాణపై మళ్లీ కుట్రలు చేస్తున్నారంటూ ఆరోపణలు గుప్పించే ప్రయత్నం చేసింది. వెంటనే అప్రమత్తమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం? షర్మిల విషయంలో వ్యూహాత్మక వైఖరితో ముందుకెళ్లాలని నిర్ణయించింది. చర్చలను పక్కన పెట్టేయడమే కాదు? విలీన ప్రక్రియకు బ్రేకులు వేసేసింది.అనుకున్నట్లు జరగకపోవటంతో? తెలంగాణలో పోటీకి సిద్ధమయ్యారు వైఎస్ షర్మిల. ఇప్పటికే పోటీ చేసే స్థానాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. ఇదిలా ఉంటే తెలంగాణ కాంగ్రెస్ మరో దిశగా అడుగులు వేస్తోంది. బీఆర్ఎస్ - కమ్యూనిస్టు పార్టీల మధ్య పొత్తు కుదరకపోవటంతో?. కామ్రేడ్లతో కలిసి నడిచేందుకు హస్తం నేతలు సిద్ధమయ్యారు. ఇరు పార్టీల మధ్య ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి. రేపోమాపో సీట్ల సర్దుబాటుపై క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది. పైగా కామ్రేడ్లు ఇండియా కూటమిలో ఉండటం కూడా కాంగ్రెస్ కు కలిసివచ్చే అంశంగా భావిస్తోంది. రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లోని ఓట్లు కూడా పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తోంది.ఇక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరామ్ ను మరోసారి కలుపుకోవాలని చూస్తోంది. గత ఎన్నికల్లో ఆయన స్థాపించిన తెలంగాణ జనసమితి పార్టీతో పొత్తు పెట్టుకోవటమే కాకుండా? నాలుగు సీట్లను ఇచ్చింది కాంగ్రెస్. అయితే ఆ సమయంలోనే కోదండరామ్? జనగామ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని చూశారు. కానీ కాంగ్రెస్ పార్టీ సుముఖత వ్యక్తం చేయకపోవటంతో? ఆయన పోటీకి దిగలేదు. కానీ ఆ ఎన్నికల్లో పొత్తు ప్రభావం చూపకలేదు. పైగా బీఆర్ఎస్ భారీ విజయాన్ని కూడా సొంతం చేసుకుంది. అయితే ఈ ఎన్నికల్లో మరోసారి కోదండరామ్ పార్టీతో కూడా పొత్తు పెట్టుకోవాలని భావిస్తుందట కాంగ్రెస్.! అయితే గతంలో మాదిరిగా నాలుగు సీట్లు కాకుండా? ఒకటి నుంచి రెండు సీట్లు ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తుందంటూ వార్తలు వస్తున్నాయి. అన్నీ కుదిరితే? జనగామ నుంచి కోదండరామ్ బరిలో ఉండే అవకాశం ఉందనే చర్చ జోరందుకుంది. అయితే దీనిపై ఇరుపార్టీల నుంచి అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుంది కాంగ్రెస్. సరిగ్గా దీన్నే ఆయుధంగా మలుచుకుంది బీఆర్ఎస్. చంద్రబాబును ప్రధానంగా ప్రస్తావిస్తూ? కాంగ్రెస్ ను కోలుకోలేని దెబ్బ కొట్టారు కేసీఆర్. ఆ ఎన్నికల్లో తన ప్రసంగాలతో ప్రజలను ఆలోచనలో పడేయటంతో కేసీఆర్ సక్సెస్ అయ్యారు. ఏకంగా 88 సీట్లను గెలుచుకొని తిరుగులేని శక్తిగా మారింది బీఆర్ఎస్. అయితే గత అనుభవాల దృష్ట్యా?. ఈ ఎన్నికలను అత్యంత సీరియస్ గా తీసుకుంది తెలంగాణ కాంగ్రెస్. షర్మిలతో కలిసి పని చేస్తే వచ్చే ఇబ్బందులను కూడా ముందుగానే అంచనా వేసింది. ఇదే విషయాన్ని అధినాయకత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే వైఎస్ఆర్టీపీ విలీనం ఆగిందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

# వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

## - నేడు స్క్రీనింగ్ కమిటీ భేటీ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : రాష్ట్రంలో డిసెంబర్ 9న ఏర్పడబోయేది ఇందిరమ్మ రాజ్యమేనని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీస్టేడియంలో ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెట్టడం ఖాయమని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని చెప్పారు. అందుకే సెప్టెంబర్ 17న సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరతామని పునరుద్ఘాటించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వివిధ నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కాంగ్రెస్‌లో చేరారు. వారికి రేవంత్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ తాగుబోతుల అడ్డాగా మార్చారని విమర్శించారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులకు రుణమాఫీ, విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను కాంగ్రెస్ అమలు చేసిందని గుర్తుచేశారు. తమ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మా కార్యకర్తలపై ఇన్నాళ్లు కేసులు పెట్టారనీ, ఇంకో 45 రోజుల్లో తమ కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారుల సంగతి



తేల్చుతామని హెచ్చరించారు. రాష్ట్ర డీజీపీని ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ప్రభాకర్ రావు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారిపై, పార్టీ నాయకుల ఫోన్‌లపై నిఘా పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు సాయం చేసేవారిని బెదిరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. 'కాంగ్రెస్‌కు సాయం చేస్తున్న 75 మంది లిస్టును 'కేటీఆర్ తయారు చేశారట. ఆ లిస్టును కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు ఇచ్చారు. కొంతమందిని కేటీఆరే స్వయంగా బెదిరిస్తున్నారట. బిడ్డా కేటీఆర్.గుర్తు పెట్టుకో.నీ అధికారం 45 రోజులే. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంతకు ఇంత మిత్తితో చెల్లిస్తాం. ఐఏఎస్ అధికారులు అర్వింద్‌కుమార్, జయేష్ రంజన్, సోమేశ్ కుమార్ వంటి నేతలు అధికార పార్టీకి చందాలు ఇవ్వాలని ప్రోత్సహిస్తున్నారు. అధికారులు అధికారుల్లా వ్యవహరించండి. బీఆర్ఎస్ కార్యకర్తల్లా కాదు' అని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కూడా మోడీ, కిషన్ రెడ్డి, రాజాసింగ్‌లా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నన్ను భాగ్యలక్ష్మి అమ్మవారిపై ప్రమాణం చేయాలంటున్నారు. భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చేందుకు నేను సిద్ధమే, మీరు సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలారా 45రోజులు అకుంఠిత దీక్షతో పనిచేస్తే అధికారం మనదే అని భరోసా ఇచ్చారు.

## మండుతున్న ఎండలు

# పెరిగిన విద్యుత్ వినియోగం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలుగు రాష్ట్రాల్లో ఈ సంవత్సరం వానలు సరిగా పడలేదు. చూస్తుండగానే వానాకాలం ముగిసి పోయింది. త్వరలో చలికాలం మొదలవుతోంది. అయినా సరే ఎండలు మండిపోతున్నాయి. దీంతో తెలుగు రాష్ట్రాల్లో అసాధారణంగా విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. నిరంతర విద్యుత్ సరఫరాకు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు నా నా ఇబ్బందులు పడుతున్నాయి. ఈమేరకు తెలంగాణ ట్రాన్స్కో, ఎన్టిపిసి కి అదనపు విద్యుత్ కావాలంటూ విన్నవించుకుంది. తెలంగాణ ఇప్పటికే భారత ఇంధన ఎక్స్ఛేంజి నుంచి ఏడు కోట్లకు పైగా యూనిట్లు అందుకుంటున్న ఫలితం లేకుండా పోవటంతో తమకు అదనంగా మరి కొంత సరఫరా చేయాలని తెలంగాణ ట్రాన్స్కో తాజాగా ఎన్టిపిసి ని కోరింది. అంతేకాదు దేశవ్యాప్తంగా ఎక్కడ కరెంటు నిల్వలు మిగిలి ఉంటే అది తెలంగాణకే ఇవ్వాలని అడిగింది. తెలంగాణాలో కొద్దిరోజుల పాటు కుండపోత వర్షాలు కురవగా తరువాత ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే ఎండ మొదలవుతుండటంతో వాతావరణం వేడెక్కుతోంది. రెండు, మూడు రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి.



ఎండ వేడి పెరగడంతో ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ దెబ్బకి విద్యుత్ వినియోగం కూడా ఎక్కువ అయ్యింది. రాబోయే ఐదు రోజులు కూడా పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరుగనున్నట్టు వాతావరణ శాఖ పేర్కొన్నది. ఫిబ్రవరి చివరి వారం, మార్చి మొదటి వారంలో ఉండే మాదిరిగా ప్రస్తుతం వాతావరణం ఉంటుందని చెప్పింది.సాగర్ ఆయకట్టుతో పాటు తెలంగాణ లో అనేక చోట్ల రైతులు లోఓల్టేజీ సమస్యతో సతమతమవుతున్నారు. అంతేకాదు కనీసం 10 గంటలు కూడా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆరోపిస్తున్నారు. ఆయకట్టులో బోరు బావుల కింద వేసిన పంటలకు ఈ సమయంలోనే అధికంగా పంట పొలాలకు నీటి అవసరం ఏర్పడుతుందాని చెబుతున్నారు. ఈ సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.దేశవ్యాప్త డిమాండు పెరగడంతో ఎక్స్ఛేంజీలో ప్రస్తుతం ఒక్కో యూనిటు సగటున రూ.7కుపైగా చెల్లించి కొనుగోలు చేయాల్సిరావడంతో డిస్కంలు కూడా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మొన్న ఆగస్టులో రూ.1,100 కోట్లు, తరువాత సెప్టెంబరులో రూ.650 కోట్లు వెచ్చించి అదనంగా విద్యుత్కొనుగోలు చేసిన డిస్కంలు ఈ నెలలో మరోసారి కొనాల్సి రావడంతో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పూర్తిగా , ఎస్టీ, ఎస్టీల ఇళ్లకు 101 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తోంది. ఇవే కాకుండా ఎత్తిపోతల పథకాల సరఫరా కలిపి రాయితీల పద్దు కింద నెలకు రూ. 958 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు బడ్జెట్ నుంచి అందజేస్తోంది. ఇక ఈ ఏడాది బారీగా పెరిగిన వినియోగం కారణంగా నెలకు కనీసం మరో రూ. వెయ్యి కోట్లయినా ఇస్తే తప్ప నిరంతర సరఫరా సాధ్యం కాదు అని డిస్కంల వర్గాలు చెబుతున్నాయి. పోనీ అధిక ధరలకు కొనేందుకు సిద్ధమయినా ఎక్స్ఛేంజీలో దొరకని పరిస్థితి ఉందని పేర్కొంటున్నాయి.

## రంజురంజుగా
# అదిలాబాద్ రాజకీయం




**అదిలాబాద్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ ఎన్నికల వేళ ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. అదిలాబాద్ జిల్లాలో మూడు నియోజకవర్గాలు ఉన్నాయి. అవి.. ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్. వీటిలో ఖానాపూర్, బోథ్ ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుతం 1,86,348 మంది ఓటర్లు ఉన్నారు. ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలయిన ఖానాపూర్, బోథ్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కాకుండా... కొత్త వారికి అవకాశం కల్పించారు సీఎం కేసీఆర్. 2014 ఎన్నికల్లో ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్ మూడు నియోజవర్గాల్లోనూ గులాబీ జెండా ఎగిరింది. గత రెండు ఎన్నికలను బట్టి చూస్తే... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్‌కు కంచుకోట. 2009లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ తరపున గెలిచిన జోగు రామన్న అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉపఎన్నికతో కలిపి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అంతేకాదు ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగు సార్లు విజయం సాధించి రికార్డు సృష్టించారు జోగు రామన్న. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన జోగు రామన్న హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో 11వేల 710 ఓట్ల మెజార్టీతో జోగు రామన్న గెలిచారు. టీఆర్ఎస్ అభ్యర్థిగా జోగు రామన్నకు 53,705 ఓట్లు రాగా... బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్‌కు 41,995 ఓట్లు వచ్చాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ తరపున జోగు రామన్న నాలుగోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. జోగు రామన్న 74,050 ఓట్లు రాగా.. బీజెపి అభ్యర్థి పాయల్ శంకర్‌కు 47,444 ఓట్లు వచ్చాయి. బీజెపి తరపున పోటీ చేసిన పాయల్ శంకర్ రెండు ఎన్నికల్లోనూ రెండో స్థానంలోనే నిలిచారు. 2018 ఎన్నికల్లో బీజేపీపై 26వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు జోగురామన్న. 2014, 2018లోనూ విజయకేతనం ఎగురవేసి.. సీఎం కేసీఆర్ కేబినెట్‌లో అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈసారి తానే గెలుస్తానన్న ధీమాలో ఉన్నారు జోగు రామన్న. ఇక.. బీజేపీ తరపున పోటీ చేసి వరుసగా రెండు సార్లు ఓడిపోయిన పాయల శంకర్ ఈసారి ఎలాగైన గెలవాలన్న పట్టుదలతో ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లే తనను గెలిపిస్తాయని భావిస్తున్నారు. కాంగ్రెస్‌లో నేతలు మాత్రం అంతర్గత కుమ్ములాటతో బిజీగా ఉన్నారు. దీంతో ఆదిలాబాద్ నియోజకవర్గంలో త్రిముఖ పోరు ఉన్నా... బీఆర్ఎస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ కనిపిస్తోంది.బోథ్ ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం. ఇక్కడి నుంచి ఐదుసార్లు కాంగ్రెస్, ఐదుసార్లు టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. టీఆర్ఎస్ మూడుసార్లు గెలిచింది. ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి రాథోడ్ బాపూరావు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సోయం బాపూరావుపై ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత బీజేపీలో చేరిన సోయం.. ఆదిలాబాద్ పార్లమెంట్ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే.. ఈసారి రాథోడ్ బాపూరావు పక్కనపెట్టి.. బోథ్ టికెట్ అనిల్ జాదవ్ (ఎస్టీ)కు కేటాయించారు. దీంతో బాపూరావు పార్టీ మారుతారన్న వార్తలు వస్తున్నాయి.ఖానాపూర్ ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో లక్షా 88వేల 158 మంది ఓటర్లు ఉన్నారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుండి టీఆర్ఎస్ అభ్యర్థి అజ్మీరా రేఖానాయక్ గెలిచారు. 2014 ఎన్నికల్లో రేఖానాయక్‌కు 38వేల 511 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈ ఎన్నికల్లో రేఖానాయకు 67వేల 442 ఓట్లు రాగా... టీడీపీ అభ్యర్థి రితేష్ రాథోడ్‌కు 28వేల 931 ఓట్లు వచ్చాయి. ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ల కుమారుడే రితేష్ రాథోడ్. ఇక.. కాంగ్రెస్ పార్టీ 26వేల పైచిలుకు ఓట్లతో మూడో స్థానంలో నిలిచింది. 2018 కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ రాథోడ్‌పై రేఖా నాయక్ 21వేల 46 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో రేఖా నాయక్‌కు 66వేల 974 ఓట్లు రాగా, రమేష్ రాథోడ్‌కు 45వేల 928 ఓట్లు వచ్చాయి. అయితే రమేష్ రాథోడ్ మొదట టీఆర్ఎస్‌లో ఉన్నారు. ఆ తరువాత కాంగ్రెస్‌లో చేరి ఎన్నికల బరిలోకి దిగారు. కానీ ఓడిపోయారు. ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖా నాయక్‌ను కాదని.. భూక్యా జాన్సన్ రాథోడ్ నాయక్‌కు టిక్కెట్టు ఇచ్చింది బీఆర్ఎస్. దీంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన రోజే రేఖానాయక్ భర్త కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల రేఖానాయక్ కూడా బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు.ఇంటింటికీ సర్వేలో ఈ మరణాలు ఎందుకు వెలుగులోకి రాలేదని ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే చనిపోయిన వారి పేర్లు ఏళ్ల తరబడి ఓటర్ల జాబితాలో ఉన్నాయని విమర్శిస్తున్నారు.

# ఇబ్రహీంపట్నం గడ్డపై మరోసారి బిఆర్ఎస్

**- నియోజకవర్గ ప్రజల చూపు మరోసారి మంచిరెడ్డి వైపు - ప్రతి బూత్ స్థాయిలో ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి**

**ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు**

ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని దండు మైలారం,పోల్కంపల్లి నెరపెల్లి, నాగన్ పల్లి గ్రామాలలో శుక్రవారం బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ అధ్యక్షులు మంగ ఐలేష్,శేఖర్ యాదవ్, దానయ్య గౌడ్, అంజయ్య బూతు ఏజెంట్ ల అధ్యక్షత పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్,మండల పార్టీ అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు బూడిద రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఉద్యమ, నాయకులు బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మంద సురేష్, బి ఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల శ్రీరామరక్ష అని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ప్రతి గడపకు అందాయని ప్రతి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారు అని ఈ సందర్భంగా దిమా వ్యక్తం చేశారు, ఈ నాలుగు గ్రామాలలో సంబంధించి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక విధాలుగా అభివృద్ధి చెందయాన్ని గ్రామాలకు డబల్ రోడ్లతోపాటు, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్ నిర్మాణాలు, సొంత గ్రామ పంచాయతీ నిర్మాణాలు, వేల కోట్లతో నాలుగు గ్రామాలు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందాయని గ్రామాల్లో ఉన్న ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు కళ్యాణ్ లక్ష్మి రైతుబంధు రైతు బీమా పింఛన్లు,బీసీ బందు దళిత బంధు ఇప్పటికీ అర్హులైన అందరికీ అందాయని, రానున్న రోజులో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించాలని వారు కోరారు . సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవనమోని మల్లీశ్వరి జంగయ్య, చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ఎంపిటిసి మంగ రవీందర్, సర్పంచులు చెరుకూరి అండాలగిరి, నిమ్మల, భాస్కర్ గౌడ్ , రవీందర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగ వెంకటేష్, మాజీ సర్పంచ్ జగన్నాథ్, జిల్లా నాయకులు పొన్నాల జగదీష్, దేరంగుల నరసింహ అన్న,యువజన అధ్యక్షుడు నిమ్మల ప్రసాద్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,దారు చందు,లింగం రేగుచింతల లింగం, నెట్టు ఐలయ్య, ఉపాధ్యక్షుడు గుత్తికొండ, ప్రకాష్,కమటి అంజి డైరెక్టర్లు రవీందర్, గణేష్, దొండ వినోద్ రెడ్డి బాలు ,బాలు యాదవ్ వార్డ్ మెంబెర్లు విక్రమ్, సలీం,లింగం, సహదేవ్,నవీన్, నర్సిరెడ్డి, వినోద్,బాలు ముదిరాజ్ గాలయ్య, జంగయ్య, నరేష్ ,రాజు, ఆంజనేయులు, రవితేజ లింగయ్య, శ్రీశైలం నాలుగు,గ్రామాల పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు యువజన నాయకులు, విద్యార్థి నాయకులు బంటియూత్ ఫోర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా భారతి హెూలీ కేరీ

**బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ భారతి హెూలీకేరీ**

**ఇబ్రహీంపట్నం - ప్రభాత సూర్యుడు**

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా భారతి హెూలీకేరీ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న నూతన జిల్లా పాలనాధికారికి అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి,



డిఆర్ఓ సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ ప్రమీల, కలెక్టర్ కు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

# యాదాద్రీశుని సేవలో కస్బా శంకర్ రావు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణ తిరుపతి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శంకర్ రావును పుష్పగుచ్చాలు అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఐదు రాష్ట్రాల్లో రాబోయే ఎన్నికలు సజావుగా జరగాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు, యువత తప్పక ఓటింగ్ లో పాల్గొని దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా యాదాద్రి లక్ష్మీనం సింహస్వామిని కోరుకున్నట్లు శంకర్ రావు తెలిపారు. కార్యక్రమంలో సన్నిహితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.





**ప్రభాత సూర్యుడు దినపత్రిక స్థాపించిన నాటి నుంచి పత్రికను అనుసరిస్తూ, ఆశీర్వదిస్తున్న బీరంగూడ వాస్తవ్యులు , శ్రేయోభిలాషులు చిన్నం కుమారి నాగేశ్వ రరావు దంపతులను వారి స్వగృ హంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి సన్మానిస్తున్న ప్రభాత సూర్యుడు చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావు.**

# ఎన్నికల సమరానికి 'సై'

- పట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- ప్రజాసేవ కోసమే ఎమ్మెల్యే బరిలో ఉన్న
- ఎన్నికల ప్రచార రథం ప్రారంభించిన టీపీసీసీ కార్యదర్శి దండెం రామ్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు:** గత 15 సంవత్సరాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయ్యాలనే ధ్యేయంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త రాబోవు ఎన్నికల్లో పట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని టీపీసీసీ కార్యదర్శి, ప్రచార నిర్వహణ కమిటీ సభ్యులు దండెం రామ్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం గండి చెరువు గ్రామంలోని రంగనాయకుల స్వామి, పెద్ద అంబర్ పేట్ లోని బొమ్మన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దండెం రామ్ రెడ్డి భారీగా కాంగ్రెస్ కార్యకర్తల నడుమ ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించారు. అనంతరం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దండెం రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు కోదండ రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండెం రామ్ రెడ్డి మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ వచ్చానని, పార్టీలో ఎవరి అండ ఉన్నా,లేకపోయినా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల కష్టాలలో పాలు పంచుకున్నానని తెలిపారు. ఏనాడు పదవులను ఆశించకుండా పార్టీ కోసం పని చేశానని, తన ఎదుగుదలను చూసి సహించలేక కొందరు అనగతొక్కాలని చూసిన ఏరోజు వెనకడుగు వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా ఎదుగుదలను చూసి ఓర్వలేక కొందరు గిట్టని వారు కాంగ్రెస్ పార్టీ నుండి షోకాస్ నోటీసులు కూడా పంపించినా అభిమానుల, ప్రజల అండతో ముందుకు కొనసాగానే తప్ప ఏ రోజు మడమ తిప్పలేదని గుర్తు చేశారు. తనను వెన్నంటే ఉండి ఆదరించిన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు, రాజకీయ గురువు కోదండ రెడ్డిల అండతో నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని ధ్యేయంతో ఈసారి ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని పేర్కొన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో తనను ఎమ్మెల్యేగా గెలిపించి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు.



# చంద్రబాబు ఆరోగ్యంపై కుటుంబసభ్యుల ఆందోళన

**రాజమండ్రి- ప్రభాత సూర్యుడు**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినే చంద్రబాబు ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు, శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అరెస్టైన మొదటి రోజునుంచి ఆయనకు సరైన వసతులు కల్పించడం లేదని ఆరోపిస్తున్నారు. ఆయన తరచూ అనారోగ్యం బారిన పడటంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. వేడి వాతావరణం కారణంగా చంద్రబాబు స్వల్ప అస్వస్థతకు గురి అయ్యారని వార్తలు వచ్చాయి. మొన్న డీహైడ్రేషన్ అయ్యారని, నిన్న అలర్జీ వచ్చిందని చెప్పుకుంటున్నారు.చంద్రబాబుకు ప్రమాదం పొంచి ఉందని ట్వీట్ చేశారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. ఆయన విషయంలో ప్రభుత్వం ఏదో దాస్తోందని ఆరోపించారు. జైలులో అపరిశుభ్రమైన వాతావరణంలో చంద్రబాబును ఉంచారని దీని వల్ల ఆయన తరచూ అనారోగ్యం బారిన పడుతున్నారని అభిప్రాయపడ్డారు. దీని వల్ల ఆయనకు ఆరోగ్య సమస్యలతోపాటు ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.ఆయనకు స్టెరాయిడ్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చంద్రబాబు ఆరోగ్యం గురించి ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఏదో దాస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబుకుఏదైనా హాని జరిగితే దానికి పూర్తి బాధ్యత జగన్ మోహన్ రెడ్డే తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. చంద్రబాబు హెల్త్‌పై, జైలు అధికారుల తీర్పు ఆయన సతీమణి భువనేశ్వరి ఉదయం ట్వీట్ చేశారు.ఆయన ఆరోగ్యం , వయసు రీత్య సరైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందని ఆరోపించారు. ఇప్పటి ఆయన ఐదు కిలోల బరువు తగ్గారని... ఇలా బరువు తగ్గుతూ పోతే ఆయనకిడ్నీలపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జైలులో నీళ్ల సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంక్ సరిగా శుభ్రం చేయడం లేదని కూడా విమర్శించారు. ఇలాంటి వాతావరణమే అనారోగ్యానికి ప్రధానకారణమని అన్నారు. ఇలాంటి అపరిశుభ్రమైన వాతావరణం తన భర్త ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215